


# కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 240 | సోమవారం 01- సెప్టెంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## మీ చరిత్ర అంతా బయటికి తీస్తాం
**: మంత్రి పొంగులేటి**



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పై అసెంబ్లీలో వాడీ వేడీ చర్చ జరిగింది. ఆదివారం సాయంత్రం ఘోష్ కమిషన్ పై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి.

## సెప్టెంబర్ 10 తర్వాత
# ఎన్నికల నోటిఫికేషన్




**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణలో చాలా కాలంగా వాయిదా పడుతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు చివరకు పచ్చజెండా ఊగబోతున్నట్లు కనిపిస్తోంది. వచ్చే వారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే దిశగా ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తేల్చి చెప్పారు. సెప్టెంబర్ 10 తర్వాత ఎప్పుడైనా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.

మంత్రి కోమటిరెడ్డి వివరాల ప్రకారం, స్థానిక సంస్థల ఎన్నికలు రెండు విడతల్లో జరిగే అవకాశముంది. తొలి దశలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయి. ఆ తర్వాత రెండో విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

## డిక్లరేషన్ ఒక్కటే సరిపోదు
# డెడికేషన్ కూడా ఉండాలి..



- బీసీ బిల్లుపై నిజమైన నిబద్ధత ఉంటే ఢిల్లీలో ఆమరణ దీక్ష చేయండి
- 42% రిజర్వేషన్లు కాంగ్రెస్ పరిధిలో లేనివే: బీసీలను మోసం చేస్తోందని కేటీఆర్ ఆరోపణ
- ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద సీఎం దీక్ష చేస్తే తాము మద్దతు ఇస్తాం
- బీసీ బిల్లు పాస్ చేయని కేంద్రంపై మౌనం ఎందుకు?

: రాహుల్‌ను ప్రశ్నించిన కేటీఆర్

## హరీశ్‌రావు సమాజాన్ని
# తప్పుదోవ పట్టిస్తున్నారు

▸▸ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై అసెంబ్లీలో వాడివేడి చర్చ: ఉమాభారతి లేఖను సభలో చదివిన సీఎం ▸▸ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో హరీశ్‌రావుపై తీవ్ర ఆరోపణలు ▸▸ తెలంగాణ ప్రజల లక్ష కోట్ల రూపాయల సొమ్ము దోచుకున్నారు: కేసీఆర్, హరీశ్‌రావుపై రేవంత్ మండిపాటు



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** అబద్ధపు వ్యాఖ్యలతో మాజీ మంత్రి హరీశ్‌రావు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా తెలంగాణ అసెంబ్లీలో వాడీవేడీగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు వ్యాఖ్యలపై సీఎం స్పందించారు. ప్రాణహిత-చేవెళ్లలో నీళ్ల అందుబాటులో ఉన్నాయని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారని గుర్తు చేశారు. 2015లో కేంద్ర మంత్రి తెలంగాణ ప్రభుత్వానికి రాసిన లేఖను సభలో చదివి వినిపించారు.

## ఇది బీసీ వర్గాలకు
# చారిత్రాత్మక విజయం



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో ఆదివారం బిసీ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ఎక్స్ వేదికగా ఆసక్తిరమైన ట్వీట్ చేశారు. అందులో మా నాయకుడు రాహుల్ గాంధీ సూచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీల నాయకత్వంలో, మేము తెలంగాణ శాసనసభలో తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణ బిల్లు-2025 ను గర్వంగా ప్రవేశపెట్టాము. ఈ బిల్లు గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బిసిలు) కు 42% రిజర్వేషన్లను నిర్ధారిస్తుంది. గతంలో, బిసిలు కేవలం 23% రిజర్వేషన్లకు పరిమితం చేయబడ్డారు,



# కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద మానవ తప్పిదం

- లక్ష కోట్లు ఖర్చైనా కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా పెరగలేదు
- మేడిగడ్డ కుంగినపుడు కేసీఆరే సీఎం
- డిజైన్, నాణ్యత, పర్యవేక్షణలో ఘోర తప్పిదాలు: కాళేశ్వరం కమిషన్‌పై అసెంబ్లీలో ఉగ్ర వ్యాఖ్యలు
- కాళేశ్వరం ప్రాజెక్టు వాడకంలో రికార్డు స్థాయిలో విఫలం: స్వతంత్ర భారతదేశంలో ఫైనాన్షియల్ డిజాస్టర్ - ఉత్తమ్ కుమార్ రెడ్డి

## వరద బాధితులను ఆదుకునేందుకు సినీపరిశ్రమ ముందుకు రావాలి
**: విజయశాంతి**



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** ఇటీవల వరదలు సంభవించిన కామారెడ్డిలో తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీలు పర్యటించారు . ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ... వరదలు కామారెడ్డిని అతలాకుతలం చేశాయని చెప్పారు. కామారెడ్డిలో ఇంత జరుగుతుంటే బీజేపీ ఏం చేస్తుందని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే కనిపించలేదని బాధితులు అంటున్నారని ఆరోపించారు. వరద బాధితులను ఆదుకునేందుకు సినీపరిశ్రమ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కృషి చేస్తుంది



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** రిజర్వేషన్ ల అమలుకోసం 50 శాతం నిబంధన ఎత్తివేస్తూ బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసినందుకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణంగా స్వాగతించాలని ఆయన ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం
# రాజకీయ కక్ష సాధిస్తోంది




▸▸ కాళేశ్వరం నివేదికపై నాలుగు రోజులైనా చర్చకు సిద్ధం ▸▸ కమిషన్ రిపోర్టు చట్టం ముందు నిలబడదు ▸▸ రేవంత్ ప్రభుత్వం సర్కస్ కంపెనీలా నడుస్తోందా? ▸▸ రాజకీయ కక్షతో కమిషన్ ఏర్పాటు ▸▸ 8బీ నోటీసులు ఇవ్వకుండానే నివేదిక..? సుప్రీంకోర్టు తీర్పును గుర్తుచేసిన హరీష్‌రావు

**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్ని రోజులైనా చర్చిద్దామని కాంగ్రెస్ ప్రభుత్వానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజలకు నిజాలు తెలియాలని చెప్పుకొచ్చారు. ఆదివారం తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై లఘుచర్చను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం హరీష్‌రావు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రతి కౌంటర్ ఇచ్చారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ప్రతి అక్షరానికి సమాధానం ఇస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది అంతా పొలిటికల్ డ్రామా అని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వం నడుపుతున్నారా..?, సర్కస్ కంపెనీ నడుపుతున్నారా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు హరీష్‌రావు.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ నేతలు యత్నిస్తున్నారని ఫైర్ అయ్యారు. పీసీ ఘోష్ కమిషన్ విచారణ నిష్పాక్షికంగా జరిగిందా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమపై రాజకీయ కక్ష సాధిస్తోందని ఆరోపించారు. చట్టాన్ని తుంగలో తొక్కి ఏకపక్షంగా కమిషన్ నివేదిక ఇచ్చిందని విమర్శించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక చట్టం ముందు నిలబడదని చెప్పుకొచ్చారు. కమిషన్ రిపోర్టుపై రూల్స్ పాటించనందునే తాము హైకోర్టుకు వెళ్లామని తెలిపారు.

## హైదరాబాద్ విమోచన దినోత్సవంపై మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** సెప్టెంబర్ నెలలో హైదరాబాద్ విమోచన దినం జరుపుకోబోతున్నామని ప్రధాని మోడీ వెల్లడించారు. ఆదివారం మన్ కీ బాత్ 125వ ఎపిసోడ్‌లో హైదరాబాద్ గురించి ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ పోలోలో పాల్గొన్న వారందరి ధైర్యాన్ని మనం గుర్తుచేసుకునే నెల సెప్టెంబర్ అని తెలిపారు. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా.. హైదరాబాద్‌లో నిజాం, రజాకార్ల దురాగతాలు జరిగేవి. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినందుకు, వందేమాతరం చెప్పినందుకు కూడా ప్రజల్ని చంపారని ఆవేదన వ్యక్తం చేశారు.

## అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి..



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు పై అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. ఇంత కీలకమైన సమావేశానికి కేసీఆర్ హాజరు కాకపోవడం చాలా దారుణమైన విషయం. అసెంబ్లీకి రాని కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు ఉపయోగపడని వ్యక్తికి పదవి ఎందుకని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ సమాధానం ఇవ్వకపోతే.. దోచుకోవడానికి కట్టారనే నిర్ధారణకు వస్తామని అన్నారు.

కెరటం న్యూస్

సోమవారం 01 సెప్టెంబర్ 2025

## హరీశ్‌రావు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు : సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

" హైడ్రాలజీ క్లియరెన్స్ ఉందని, ప్రాణహిత-చేవెళ్ల కట్టుకోవచ్చని ఆనాడు ఉమాభారతి లేఖలో పేర్కొన్నారు. కానీ, దురాశ, దోపిడీతో మళ్లీ విచారణ చేయాలని భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కోరింది. కేంద్ర రాసిన లేఖను మళ్లీ పరిశీలించాలని అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులను కోరారు.

ప్రాజెక్టు కట్టుకోవాలని 2009లో కేంద్ర ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి హరీశ్‌రావు మొత్తం వ్యవస్థల్ని తప్పుదోవపట్టించారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పేజీ నెంబరు 98లో పేర్కొంది. వాస్తవాలను బయటపెట్టారనే జస్టిస్ ఘోష్ కమిషన్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా హరీశ్‌రావు మాట్లాడుతున్నారు. ఏ విచారణ కావాలో చెప్పకుండా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. తప్పుడు సమాచారాన్ని హరీశ్‌రావు పదే పదే చెబుతున్నారు. ఆయన వ్యాఖ్యలను రికార్డులను తొలగించాలి. నీళ్లు అందుబాటులో ఉన్నాయని 2009, 2014లో లేఖలు రాశారు. తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు ఉన్నాయని చెప్పినా మీరెందుకు వినలేదు. మహారాష్ట్రతో చర్చ జరిగింది ప్రాజెక్టు ఎత్తు గురించే. ముంపు ప్రాంతం తగ్గుతుందనే ఎత్తు తగ్గించుకోవాలని మహారాష్ట్ర కోరింది. తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు దోచుకునేందుకే ఇలా చేశారు. కేసీఆర్‌కు నిజాం కంటే శ్రీమంతుడు కావాలని దుశార కలిగిందేమో. మేడిగడ్డ వద్దే కట్టాలని అప్పటికే కేసీఆర్, హరీశ్‌రావు నిర్ణయం తీసుకున్నారు" అని సీఎం అన్నారు.

## మీ చరిత్ర అంతా బయటికి తీస్తాం :మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పై అసెంబ్లీలో వాడీ వేడీ చర్చ జరిగింది. ఆదివారం సాయంత్రం ఘోష్ కమిషన్ పై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మాటల తూటాలు పేలాయి. తుమ్మడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును మేడగడ్డకు ఎందుకు తరలించాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు.

తుమ్మడిహట్టిని పక్కనబెట్టి మేడిగడ్డ వద్ద ప్రాజెక్టును నిర్మించారు..కమిషన్ల కోసమే గత బీఆర్ ఎస్ ప్రభుత్వం చేసిందని పొంగులేటి అన్నారు. రూ.6వేల 100 కోట్లు ఖర్చు పెట్టాకకూడా ఎందుకు పక్కన పెట్టారు..రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు ఎందుకు మార్చారు..అంత హడావుడిగా ప్రాజెక్టు కట్టాల్సిన అవసరం ఏం వచ్చిందని పొంగులేటి అన్నారు.నిపుణుల కమిటీ సూచనలు పక్కన బెట్టి మేడిగడ్డ ప్రాజెక్టు కట్టారని..మీకు కావాల్సింది రాదనే కదా మేడిగట్టకు మార్చారన్నారు. లక్ష కోట్లు దోచే ఉద్దేశంతోనే కాళేశ్వరం కట్టారని హరీష్ రావుపై పొంగులేటి ఫైర్ అయ్యారు. మరోవైపు తుమ్మిడి హట్టి దగ్గర నీళ్లుండగా ప్రాజెక్టును మేడిగడ్డ దగ్గర ఎందుకు కట్టారని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. తుమ్మడిహట్టి దగ్గర ఉన్న నీళ్లే మేడిగడ్డ దగ్గర ఉన్నాయి.. ఏ ఉపనది లేకుండా అదనపు నీళ్లు ఎలా వచ్చాయి.. ప్రాణహిత తర్వాత మేడిగడ్డకు ఏ ఉపనది వచ్చిందో చెప్పాలని ..అదనంగా మీరు సాధించింది ఏమిటీ అన్నారు మంత్రి జూపల్లి.

## వరద బాధితులను ఆదుకునేందుకు సినీపరిశ్రమ ముందుకు రావాలి: విజయశాంతి

**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** ఇటీవల వరదలు సంభవించిన కామారెడ్డిలో తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీలు పర్యటించారు . ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ... వరదలు కామారెడ్డిని అతలాకుతలం చేశాయని చెప్పారు. కామారెడ్డిలో ఇంత జరుగుతుంటే బీజేపీ ఏం చేస్తుందని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే కనిపించలేదని బాధితులు అంటున్నారని ఆరోపించారు. వరద బాధితులను ఆదుకునేందుకు సినీపరిశ్రమ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అనంతరం అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వరద రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. నష్టపరిహారం కోసం నివేదికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కేంద్రాన్ని రూ.10 వేల కోట్ల సాయం అడిగామన్నారు. ఇదిలా ఉంటే కామారెడ్డిలో వరదలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. వరదల కారణంగా జిల్లాలో భారీగా ఆస్తి నష్టం జరిగింది. జాతీయ రహదారి సైతం కొట్టుకుపోయింది. కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో ప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు.

## ఇది బీసీ వర్గాలకు చారిత్రాత్మక విజయం : మంత్రి సీతక్క

**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో ఆదివారం బీసీ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ఎక్స్ వేదికగా ఆసక్తిరమైన ట్వీట్ చేశారు. అందులో మా నాయకుడు రాహుల్ గాంధీ సూచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీల నాయకత్వంలో, మేము తెలంగాణ శాసనసభలో తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణ బిల్లు-2025 ను గర్వంగా ప్రవేశపెట్టాము. ఈ బిల్లు గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బిసిలు) కు 42% రిజర్వేషన్లను నిర్ధారిస్తుంది. గతంలో, బిసిలు కేవలం 23% రిజర్వేషన్లకు పరిమితం చేయబడ్డారు, ఇది వారి జనాభా నిష్పత్తిని ప్రతిబింబించలేదు. మన ప్రజా ప్రభుత్వం బిసిల వెనుకబాటుతనాన్ని అంచనా వేయడానికి ఇంటింటికీ సమగ్ర కుటుంబ సర్వే, శాస్త్రీయ కుల గణనను నిర్వహించింది. అంకితమైన కమిషన్ సిఫార్సుల ఆధారంగా, బిసిలకు 42% రిజర్వేషన్లు అందించడానికి మేము తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 285ఏ ని సవరించాము. ఈ బిల్లు కేవలం రిజర్వేషన్ల గురించి మాత్రమే కాదు. ఇది బీసీలకు సాధికారత కల్పించడం, వారి గొంతుకను వినిపించడం, స్థానిక పాలనలో వారి సరైన ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడం వైపు ఒక విప్లవాత్మక అడుగు. ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడం బీసీ వర్గాలకు ఇది చారిత్రాత్మక విజయం" అంటూ మంత్రి సీతక్క తన ట్వీట్ లో రాసుకొచ్చారు.

## హైదరాబాద్ విమోచన దినోత్సవంపై మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** సెప్టెంబర్ నెలలో హైదరాబాద్ విమోచన దినం జరుపుకోబోతున్నామని ప్రధాని మోడీ వెల్లడించారు. ఆదివారం మన్ కీ బాత్ 125వ ఎపిసోడ్‌లో హైదరాబాద్ గురించి ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ పోలోలో పాల్గొన్న వారందరి ధైర్యాన్ని మనం గుర్తుచేసుకునే నెల సెప్టెంబర్ అని తెలిపారు. 1947 ఆగస్టులో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా.. హైదరాబాద్‌లో నిజాం, రజాకార్ల దురాగతాలు జరిగేవి. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినందుకు, వందేమాతరం చెప్పినందుకు కూడా ప్రజల్ని చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై, పేదలపై దారుణాలు జరిగాయని పేర్కొన్నారు. ఆ సమయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ హైదరాబాద్ సమస్యపై ప్రభుత్వాన్ని హెచ్చరించారని గుర్తుకు చేశారు. చివరికి సర్దార్ పటేల్ ఈ విషయాన్ని తన చేతుల్లోకి తీసుకుని ఆపరేషన్ పోలోకు ప్రభుత్వాన్ని ఒప్పించారు. మన దళాలు హైదరాబాద్‌ను నిజాం నియంతృత్వం నుంచి విముక్తి చేసి భారత్‌లో భాగం చేశాయి. దేశం మొత్తం ఈ విజయాన్ని సెలబ్రేట్ చేశారని చెప్పుకొచ్చారు. ఈ మేరకు సర్దార్ పటేల్ నాడు రేడియోలో మాట్లాడిన వ్యాఖ్యలు వినిపించారు. కాగా, ఏటా సెప్టెంబర్ 17న హైదరాబాద్ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

## అసెంబ్లీకి రాని కేసీఆర్ రాజీనామా చేయాలి.. సీపీఐ నారాయణ ఘాటు వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు పై అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. ఇంత కీలకమైన సమావేశానికి కేసీఆర్ హాజరు కాకపోవడం చాలా దారుణమైన విషయం. అసెంబ్లీకి రాని కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు ఉపయోగపడని వ్యక్తికి పదవి ఎందుకని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్ సమాధానం ఇవ్వకపోతే.. దోచుకోవడానికి కట్టారనే నిర్ధారణకు వస్తామని అన్నారు. ఇదిలా ఉంటే.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తెలంగాణ అసెంబ్లీలో వాడీవేడీగా చర్చ జరిగింది. బీఆర్ఎస్ నేత హరీష్ రావు వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాణహిత-చేవెళ్లలో నీళ్లు అందుబాటులో ఉన్నాయని అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి చెప్పారని సీఎం గుర్తుచేశారు. 2015లో కేంద్ర మంత్రి తెలంగాణ ప్రభుత్వానికి రాసిన లేఖను సభలో చదివి వినిపించారు.

## దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ కృషి చేస్తుంది

మొదటి పేజీ తరువాయి

అన్ని రకాలుగా సాంకేతిక, న్యాయ, రాజకీయ అంశాలన్నీ పరిగణలోకి తీస్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో ఏకగ్రీవంగా బిల్లు చేయడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బిల్లు కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు, మంత్రి వర్గ ఉప సంఘానికి బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.బీసీ వాటా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించాలని మొదటి నుంచి ఆకాంక్షిస్తున్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలు తెలంగాణ లో నెరవేర బోతున్నాయని ఇది మంచి పరిణామమని ఆయన అన్నారు%ఔ% ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సారధ్యంలో ఈ బిసి రిజర్వేషన్లు దేశవ్యాప్తంగా అమలు అయ్యేలా తెలంగాణ నుబచే అడుగులు పడతాయని అన్నారు. ఇది దేశవ్యాప్తంగా అమలు అయ్యేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు..

## శిక్షలు తప్పించుకోడానికి హరీష్ రావు డ్రామాలు.. మంత్రి కోమటిరెడ్డి



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో శిక్ష తప్పించుకోవాలని మాజీ మంత్రి హరీష్‌రావు చూస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శించారు. బ్యారేజీల గురించి సభలో హరీష్‌రావు మాట్లాడాలని సూచించారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై ఆదివారం తెలంగాణ అసెంబ్లీలో లఘుచర్చలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. కమీషన్ల కోసమే కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం కట్టిందని ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడ కట్టాలో.. ఎలా కట్టాలో వారికి తెలీదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం హడావుడిగా కట్టింది కాబట్టే కూలిపోయిందని విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని.. ఆమె కాళ్లు మొక్కి కేసీఆర్ వచ్చారని గుర్తుచేశారు. గతంలో అసెంబ్లీలో సోనియా వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ చెప్పారని తెలిపారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ప్రధాన ప్రతిపక్షనేత సభకు రాకుండా ప్రజలను అవమానిస్తున్నారని ఫైర్ అయ్యారు. మేడిగడ్డ బ్యారేజ్ కూలడానికి తామే కారణమని అసెంబ్లీకి వచ్చి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని హితవు పలికారు. బీసీ రిజర్వేషన్లపై, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ జరుగుతుంటే కేసీఆర్ సభకు ఎందుకు రారని ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్‌రావు కోర్టు కేసుల గురించి సభలో మాట్లాడటం సరికాదని చెప్పుకొచ్చారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడ్డ దానిపై అసెంబ్లీలో చర్చ జరుగుతోందని తెలిపారు. కాళేశ్వరం కమిషన్ సబ్జెక్ట్‌పై హరీష్‌రావు మాట్లాడాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి కేసీఆర్ వచ్చి ఉంటే మరో లక్ష కోట్లు దోచుకునేవారని ఆక్షేపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీరు తప్పుచేశారు కాబట్టే హరీష్‌రావు ఇవన్నీ మాట్లాడుతున్నారని.. మాది తప్పయిందని ఒప్పుకోవాలని హితవు పలికారు. కేసీఆర్‌కు ఎదురుచెప్పే ధైర్యం ఎవరికీ లేకపోవడంతో ఇలా జరిగిందని చెప్పాలని అన్నారు. రేపు కాళేశ్వరంలోని మూడు బ్యారేజీలు కూలితే ఏం చేయాలని నిలదీశారు. కోర్టు కేసుల గురించి అయితే తర్వాత మాట్లాడదామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పెద్ద ఉద్యమం చేస్తున్నాం



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** కేరళలోని అలెప్పీ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఒక విశేషమైన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సేవలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఘనంగా సత్కరించారు. ఆయన మాటల్లో, వేణుగోపాల్ గారు కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, పేదల కోసం, అణగారిన వర్గాల కోసం ఎప్పటికప్పుడు పోరాడుతూ ప్రజలకు నిజమైన గొంతుకగా నిలుస్తున్న అసామాన్య వ్యక్తి. 2006లో ఆయన ప్రారంభించిన పొంథువల్ (ఎంపీ) మెరిట్ అవార్డులు సమాజంలో విద్యా ప్రోత్సాహానికి మార్గదర్శకంగా నిలిచాయని గుర్తు చేశారు.

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈ అవార్డుల ప్రాముఖ్యతను వివరించారు. "ఆదివారం 150 పాఠశాలల నుండి 3,500 మందికి పైగా విద్యార్థులు ఈ అవార్డులు అందుకుంటున్నారు. విద్యార్థులను ప్రోత్సహించే ఈ కార్యక్రమం కేవలం కేరళలోనే కాకుండా దేశమంతటా ఆదర్శంగా నిలవాలి," అని ఆయన అన్నారు. విద్య ప్రాధాన్యతపై మాట్లాడిన రేవంత్ రెడ్డి, "విద్య అనేది మనిషికి లభించే అత్యంత గొప్ప బహుమతి మాత్రమే కాదు, సమాజాన్ని ముందుకు నడిపించే శక్తివంతమైన ఆయుధం కూడా. సమాజంలో సమానత్వం తీసుకురావడానికి, పేదరికాన్ని దూరం చేయడానికి విద్యే ప్రధాన మార్గం," అని పేర్కొన్నారు. కేరళలో పదో, పన్నెండో తరగతుల తర్వాత విద్యార్థుల డ్రాప్ అవుట్స్ శాతం సున్నాగా ఉండటం దేశమంతటికి ఆదర్శమని ఆయన అభినందించారు.

అలాగే, తెలంగాణలో కూడా విద్యా రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. పాఠశాలల మౌలిక సదుపాయాల నుండి ఉన్నత విద్యా అవకాశాల వరకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని, భవిష్యత్తు భారత్‌కు బలం కావాల్సిన యువతను తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. "యువతే రేపటి దేశ భవిష్యత్తు. వారికి సమాన అవకాశాలు కల్పించడంలో విద్యే ప్రధాన ఆధారం. ఈ దిశగా తెలంగాణలో ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటున్నాం," అని రేవంత్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రారంభించిన విద్యా అవార్డులను ప్రస్తావించడం ద్వారా రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో విద్యపై ఉన్న కట్టుబాటు, కేరళ మోడల్ పట్ల ఉన్న గౌరవాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగం అక్కడి విద్యార్థుల్లో, ఉపాధ్యాయుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## డిక్లరేషన్ ఒక్కటే సరిపోదు డెడికేషన్ కూడా ఉండాలి..

**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** బీసీ బిల్లుపై ఎంతో చిత్తశుద్ధితో ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు కదా.. దమ్మంటే బీసీ బిల్లు సాధించే వరకూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆమరణ దీక్ష చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బిల్లు సాధించేదాకా అక్కడ కూర్చోవాలని అన్నారు. అంత కమిట్మెంట్, నిబద్ధత ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి ఉండాలని సూచించారు. ఆదివారం గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే పంచాయతీరాజ్ సవరణ బిల్లును అసెంబ్లీలో మంత్రి సీతక్క ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ ఈ కామెంట్స్ చేశారు. ముందుగా బిల్లుకు మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. బిల్లుకు సంబంధించి ఢిల్లీలో ప్రధానమంత్రి దగ్గర అఖిలపక్షానికి సమయం తీసుకోవాలని.. తాము కూడా వచ్చి బలంగా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. గతంలో కేసీఆర్ ఢిల్లీకి వెళ్తూ తెలంగాణ సాధించుకుని వస్తా అని చెప్పి పోయారని అన్నారు. అపాయింట్‌మెంట్‌లు అడిగితే ఢిల్లీలో చెప్పులు ఎత్తుకొని పోతారని రేవంత్ అంటున్నారని.. ఇలా మాట్లాడిన తర్వాత అపాయింట్‌మెంట్‌లు ఎందుకు ఇస్తారు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి బుద్ధి, మాట తీరు మార్చుకోవాలని సూచించారు. బీసీల రిజర్వేషన్లు తెలంగాణలో ఆమోదం పొందకముందే.. తెలంగాణ ప్రజల సొమ్ముతో బిహార్లో ముఖ్యమంత్రి తన ఫొటోలతో పత్రిక ప్రకటనలు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు.

దేశంలో మొట్టమొదటిసారిగా బీసీలకు ఓబీసీ వెల్ఫేర్ శాఖ పెట్టాలని డిమాండ్ చేసిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. జనగణనతోపాటు కులగణన కోసం డిమాండ్ చేసినట్లు తెలిపారు. శాసనసభలో ఎన్ని రాజకీయ విమర్శలు చేసినా, ఈ బిల్లు మన పరిధిలో లేదన్నారు. 42% రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ ఇరుక్కుపోయిందని.. అందుకే తమ పరిధిలో లేని అంశంపై చట్టం తీసుకువచ్చి బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎంతమంది ఉంటే అంత ప్రాతినిధ్యం ఉండాలని రాహుల్ గాంధీ చెబుతున్నారని.. మరి ఎందుకు 42% రిజర్వేషన్ అంశాన్ని ఆయన పార్లమెంట్‌లో మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మార్చిలో బిల్లు పాస్ చేసిందానికి, దీనికి తేడా ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడు చేయని రాష్ట్రపతి, గవర్నర్ ఇప్పుడు సంతకాలు ఎలా చేస్తారని నిలదీశారు. ప్రభుత్వాలు చేసిన చట్టాలు లొసుగులు లేకుండా చేసుకుంటే మంచిదని సూచించారు. కేవలం బీసీ డిక్లరేషన్లు ఇచ్చి వదిలేస్తే సరిపోదు, డెడికేషన్ ఉండాలన్నారు. అలాగే.. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని.. అందులో సీలింగ్ అనే అంశం లేదని చెప్పారు.

## సెప్టెంబర్ 10 తర్వాత ఎన్నికల నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు కావాల్సిన సన్నాహాలు ఎన్నికల సంఘం వేగవంతం చేసింది. ప్రస్తుతం అసెంబ్లీలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల బిల్లుపై చర్చ కొనసాగుతోంది. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అసెంబ్లీలో ఆమోదం తర్వాత మండలిలో కూడా ఆ బిల్లుపై చర్చ జరగనుంది. ఆ తర్వాతే ఎన్నికల షెడ్యూల్‌ను ఖరారు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఈ రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వం నుంచి వారం రోజుల సమయం కోరింది.

రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ దిశగా అడుగులు వేస్తోంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 10లోపు విడుదల చేయాలని నోటిఫికేషన్ ఇచ్చింది. సెప్టెంబర్ 4 లేదా 5న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తారు. అనంతరం 6 లేదా 7న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై అభ్యంతరాలను స్వీకరిస్తారు. పరిశీలనల అనంతరం 8 లేదా 9న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. దీంతో సెప్టెంబర్ 10నాటికి ఎన్నికల ప్రక్రియ ఘనంగా ప్రారంభమవుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

గత ఏడాదిన్నరగా రాష్ట్రంలో పాలక మండళ్లు లేకపోవడంతో గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులు నిలిచిపోయాయి. ముఖ్యంగా 15వ ఆర్థిక సంఘం కేటాయించిన నిధులు విడుదల కాకపోవడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయి. ఈ నిధులను తిరిగి పొందేందుకు కూడా ఎన్నికలు కీలకమని అధికారులు చెబుతున్నారు. ఇదే సమయంలో తెలంగాణ హైకోర్టు కూడా సెప్టెంబర్ 30లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద మానవ తప్పిదం : ఉత్తమ్ కుమార్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద మ్యాన్ మేడ్ డిజాస్టర్ అని ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కాశేశ్వరం కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ సందర్బంగా మాట్లాడిన ఉత్తమ్..లక్ష కోట్లు ఖర్చు పెట్టినా కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా పెరగలేదన్నారు. లక్ష కోట్లు ఖర్చు చేసినా ఐదేళ్లలో వాడుకున్న నీళ్లు 101 టీఎంసీలేనని చెప్పారు ఉత్తమ్. స్వతంత్ర భారతదేశంలో ఫైనాన్షియల్ డిజాస్టర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ అని అన్నారు ఉత్తమ్. మేడిగడ్డ కుంగినపుడు కేసీఆరే సీఎంగా ఉన్నారని చెప్పారు. అసెంబ్లీలో పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టుపై మాట్లాడిన ఉత్తమ్.. తెలంగాణ ఏర్పడ్డాక అతిపెద్ద ప్రాజెక్టుగా కాళేశ్వరం చేపట్టారు. రూ. 87,449 కోట్లతో ప్రాజెక్ట్ చేపట్టారు. కాళేశ్వరానికి గుండెకాయ లాంటి మేడిగడ్డ కూలింది. రూ. 24వేల కోట్లతో చేపట్టిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది. 20 నెలలుగా అన్నారం, సుందిళ్ల,మేడిగడ్డ నిరూపయోగంగా ఉన్నాయి. అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది. డిజైన్, నిర్మాణం, నాణ్యతలో లోపాలున్నాయని కమిషన్ చెప్పింది. పనుల పర్యవేక్షణలో లోపాలున్నాయని నివేదికలో వెల్లడించింది. సరైన ప్రణాళిక లేకుండా మేడిగడ్డ చేపట్టారని కమిషన్ రిపోర్ట్ ఇచ్చింది. భూగర్భ జలాలు దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టు కట్టలేదని తేల్చింది. ప్రాణహిత చేవెళ్లను 2013లో అప్పటి ప్రభుత్వం ప్రారంభించింది.. 2014 నాటికి 11 వేల కోట్లు ఖర్చు పెట్టారు. 38 వేల 500 కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత చేవెళ్లను..అకారణంగా రీజన్ లేకుండా కేసీఆర్ ప్రాజెక్టు డిజైన్ ను మార్చారు. లక్షా 47 వేలకోట్లకు పెంచారు. ఏడాదికి 195 టీఎంసీలు ఎత్తిపోస్తామని చెప్పి ప్రాజెక్టు కట్టి..ఐదేళ్లలో 125టీఎంసీలు మాత్రమే ఎత్తిపోశారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టి ఏడాదికి కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా పారలేదు. లక్ష కోట్లు ఖర్చు చేసినా ఐదేళ్లలో వాడుకున్న నీళ్లు 101 టీఎంసీలే. ఇది మ్యానే మేడ్ డిజాస్టర్..ప్రపంచంలోనే ఇలాంటిదిఎక్కడా జరగలేదు. స్వతంత్ర భారతదేశంలో ఫైనాన్షియల్ డిజాస్టర్. మేడిగడ్డ కుంగినపుడు కేసీఆర్ సీఎంగా ఉన్నారు. 2023అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీ కుంగింది.

బ్యారేజీ కట్టి డ్యాంలా వాడుకోవాలని చూశారు. అందుకే మేడిగడ్డ కూలిందని ఎన్డీఎస్ ఏ తేల్చింది. అధికారులు హెచ్చరించినా నీటి నిల్వ తగ్గించలేదు. పిల్లర్ల నుంచి ఇసుకు కొట్టుకుపోయింది. కాళేశ్వరం వాడకున్నా రికార్డ్ స్థాయిలో పంట పండింది.మీ హయాంలో కట్టిన ప్రాజెక్టు..మీ హయాంలోనే కూలింది..మిమ్మల్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. ఎన్డీఎస్ ఏ రిపోర్టు ప్రకారమే కాళేశ్వరంలో నీళ్లు నిల్వ చేయలేదు అని ఉత్తమ్ చెప్పారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధిస్తోంది

మొదటి పేజీ తరువాయి

హై కోర్టులో వాదనలు ఉన్నాయని తెలిసి కూడా ఆదరాబాదరాగా రేవంత్ ప్రభుత్వం అసెంబ్లీలో నివేదిక పెట్టిందని మండిపడ్డారు హరీశ్‌రావు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆదివారం హడావుడిగా చర్చ అంటేనే.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్ర ఏంటో అర్థమైందని విమర్శించారు. కేసీఆర్‌కు, తనకు కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ 8బీ కింద నోటీసులు ఇవ్వలేదని పేర్కొన్నారు. 8బీ కింద నోటీసులు ఇవ్వకపోతే రిపోర్టు చెల్లదని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. సభ్యులకు 8బీ, 8సీ కింద నోటీసులు ఇవ్వాలని చట్టంలో ఉందని ఉద్ఘాటించారు. గతంలో ఇలాంటి అంశాలపై ఇందిర, అద్వానీ కూడా కోర్టుకెళ్లారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# నిస్వార్థ సేవకు ఘన సన్మానం



**ఖమ్మం బ్యూరో, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, డిప్యూటీ డైరెక్టర్ మరియు తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం ఖమ్మం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం తొలి పలుకులు తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఫోరం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు , కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మధిర నియోజకవర్గం, పి శ్రీనివాసరెడ్డి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ), టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మరియు ఇతర అధికారులు అదేవిధంగా టీఈజేఏసీ, టి జి ఓ, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన కస్తాల సత్యనారాయణ 1991 సెప్టెంబర్ 7న వాజేడు గ్రామంలో గ్రూప్ 2 వార్డెన్ గా ఉద్యోగ నియామకం జరిగింది ఉద్యోగ ప్రస్థానంలో అనేక పదోన్నతులు పొంది డిడి సోషల్ వెల్ఫేర్ గా పదవి విరమణ చేశారు విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్న కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారుల చేత మనన్లు పొందారు తన ఉద్యోగ జీవితంలో వివిధ హోదాలలో అధికార బాధ్యతలు స్వీకరించి నిబద్ధత గల ప్రభుత్వాధికారిగా ప్రజలతో మమేకమై తోటి ఉద్యోగస్తులతో అభిమానంతో వ్యవహరిస్తూ సోషల్ వెల్ఫేర్ శాఖను ప్రజలకు చేరువచేయుటలో కీలకపాత్ర పోషించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించటానికి అహర్నిశలు కృషి చేశారని అభినందించారు సంఘాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారని అభినందించారు రైతు కుటుంబం నుంచి వచ్చిన సత్యనారాయణ వ్యవసాయం పట్ల కుటుంబ బంధాలకు ఎక్కువగా విలువలు ఇచ్చే వారిని అభినందించారు. అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కస్తాల సత్యనారాయణ జిల్లా అధికారిగా విశేషమైన సేవలు అందించారని విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దటంలో ఘననీయమైన పాత్ర వహించారని భవిష్యత్తులో ఇదే సేవా గుణాన్ని కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమాన్నిదేశించి కస్తాల సత్యనారాయణ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో తమకు సహకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గారికి, అడిషనల్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ గారికి షెడ్యూల్ క్యాస్ట్ జిల్లా కార్యాలయ సిబ్బందికి, వసతి గృహ సంక్షేమ అధికారులకు, తమ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తన ఉద్యోగ విధి నిర్వహణలో తన కుటుంబ సభ్యుల యొక్క సహకారం మరువలేనిదని అర్ధాంగి వసంతని తమ కుమారులను కోడళ్లను తమ అన్న వదినలను బావ కొండబాల కోటేశ్వరరావు గారి సహకారం వారి బావమరిది గారి సహకారం ఎప్పటికీ గుర్తుంచుకుంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంఘం వెంకట పుల్లయ్య, మహేష్, టీఎన్జీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి కొనిదేన శ్రీనివాసరావు, రాష్ట్ర బాధ్యులు జయపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, కస్తాల వెంకటేశ్వరరావు, టీజీవో జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేష ప్రసాద్, టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్, టి సి ఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయకుమార్, టీజీవో అసోసియేటర్ ప్రెసిడెంట్ భానోతు దస్రు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు శ్రీ అమర్నేని రామారావు ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధిపతి రవిబాబు బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుడికందుల జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ విజయలక్ష్మి, సిపిఓ శ్రీనివాసరావు, జిల్లా ఖజానా ఉపసంచాలకులు వెంటపల్లి సత్యనారాయణ డిఎం సివిల్ సప్లై అధికారిని శ్రీలత జిల్లా డీసీస్ కనపర్తి వెంకటేశ్వర్లు మైనార్టీ డిపార్ట్మెంట్ ఆర్ సి ఓ అరుణ కుమారి కలెక్టరేట్ ఏవో కారుమంచి శ్రీనివాసరావు రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి టిజిఓ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి జి ఉషాశ్రీ కార్యదర్శి పి సుధారాణి రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి రాజు ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాజేష్ తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు హెచ్ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వీరస్వామి పి ఆర్ టి ఓ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు టీ పి టీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. వెంగళరావు తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుబ్బయ్య స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ఆల్ పెన్షనర్ యూనియన్ జిల్లా బాధ్యులు యుగంధర్ పి ఆర్ టి యు పెన్షనర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధుగారు వై.వి గారు జి జి ఎల్ ఏ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల రాణి కార్యదర్శి నాగేశ్వరరావు,టీ ఐ జి ఎల్ ఏ రాష్ట్ర అధ్యక్షులు నయం పాషా జిల్లా బాధ్యతలు గణేష్ శంకర్ తెలంగాణ జూనియర్ లెక్చరర్ లెక్చరర్స్ అసోసియేషన్-711 మోదుగు వెంకటేశ్వర్లు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జిల్లా కృష్ణార్జునరావ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ డి ఎల్ పి ఓ రాంబాబు సూరంపల్లి రాంబాబు రమేష్ డాక్టర్ హరీష్ మంజుల శారద అరుణకుమారి బాలాజీ వెంకటేశ్వర్లు శ్రీనివాసరావు తాజుద్దీన్ నాగేంద్ర కుమారి, వెక్కిరాల శ్రీనివాస్, నెల్లూరి నాగేశ్వరరావు కంభం తిరుపతిరావు, విజయ, కోమలి, వెంకటరెడ్డి, అస్లాం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారులు నాన్ గెజిటెడ్ అధికారులు హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది విద్యార్థి సంఘ నాయకులు మీడియా మిత్రులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ



**ఖమ్మం టౌన్, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** ఖమ్మం పట్టణంలోని బ్యాంకు కాలనీ నందు 55వ డివిజన్ కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్ ఆధ్వర్యంలోని సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం 'స్మార్ట్ కిడ్జ్ పాఠశాల' ఆధ్వర్యంలో "సరస్వతి పూజ" కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించటం జరిగింది.ఈ పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్మార్ట్ కిడ్జ్ కరెస్పాండంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పాల్గొన్నారు. 200 చిన్నారులకి సరస్వతి పూజ సామగ్రి, పుస్తకాలు, పెన్నులు, సరస్వతి దేవి ప్రతిమ అందించారు.. చిన్నారులందరికీ సరస్వతి దేవి అనుగ్రహం ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మోతరపు సుధాకర్, భాస్కర్ రావు, వేగినాటి మధు, నవీన్, ప్రసాద్, నరేష్ తదితర ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పూజలో పాల్గొన్నారు.

# గ్లోబల్ మున్నూరుకాపు మహాసభకు సర్వం సిద్ధం

## వాషింగ్టన్ చేరుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్ బ్యూరో, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** తమ న్యాయమైన హక్కుల సాధనకు, రాజ్యాధికారంలో సముచిత గౌరవం కోసం మున్నూరుకాపులతో పాటు బీసీ కులాల వారంతా కూడా ఏకతాటిపైకి రావలసిన అవసరం ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.అమెరికా రాజధాని వాషింగ్టన్ సమీపాన లీస్ బర్గ్ వద్ద గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగే మహాసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు గాను ఆయన వాషింగ్టన్ చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, తాను అమెరికాకు రావడం ఇదే మొదటిసారి అని,ఇక్కడ ఉన్న బంధుమిత్రులు గతంలో పలుమార్లు ఆహ్వానించినప్పటికీ రావడం కుదరలేదన్నారు.ఇప్పుడు కూడా రాజకీయ కార్యకలాపాల్లో తీరిక లేనప్పటికీ,వీలు చేసుకుని వచ్చి మహాసభకు హాజరవుతుండడం సంతోషంగా ఉందన్నారు.ఈ మహాసభను ఏర్పాటు చేసిన వెంకట్, రజనీకాంత్,వారి మిత్ర బృందానికి ఆయన అభినందనలు తెలిపారు.ఈ మహాసభ తెలుగు రాష్ట్రాలకు చెందిన మున్నూరుకాపులు,తెలగ,కాపులు,ఒంటరి,బలిజలను మాత్రమే కాకుండా దేశంలోని బీసీ కులాల వారందరిని మరింత చైతన్యం చేస్తుందని, ఐక్యత పెంపొందిస్తుందన్న ఆశాభావాన్ని ఎంపీ వద్దిరాజు వ్యక్తంచేశారు.



# మోదీ తల్లి అవమానంపై బీజేపీ ఆగ్రహం

**▶▶ నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో నిరసన ర్యాలీ ▶▶ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం ▶▶ ఖమ్మంలో ఉద్రిక్తత.. బీజేపీ నాయకుల అరెస్టు ▶▶ రాహుల్ క్షమాపణ చెప్పాలి.. లేదంటే తీవ్ర ఆందోళనలు ▶▶ బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి హెచ్చరిక**

**ఖమ్మం బ్యూరో, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** బీహార్ ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఖమ్మం జిల్లాలో బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లి హీరాబా మోదీపై రాహుల్ గాంధీ అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి ర్యాలీగా బయలుదేరి మయూరి సెంటర్ వైరా రోడ్డు మీదుగా జడ్పీ సెంటర్ చేరుకున్నారు. నిరసన ర్యాలీలో రాహుల్ గాంధీ తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జడ్పీ సెంటర్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ దేశానికి అందించిన నాయకత్వం ప్రపంచమంతా ప్రశంసిస్తుంటే, వారి తల్లిని రాహుల్ గాంధీ అవమానించడం క్షమించరాని నేరం అని అన్నారు. రాహుల్ గాంధీ అనే వ్యక్తి బీహార్ ఎన్నికల సభలో, ఇండియా కూటమి అనే అవినీతి కూటమి వేదికపై నిలబడి ప్రధానమంత్రి తల్లిని, వృద్ధురాలైన హీరాబా మోదీ ని, తల్లి అనే పవిత్ర పదాన్ని అవమానించేలా మాట్లాడాడు. ఒక వ్యక్తిని విమర్శించడం రాజకీయాల్లో సాధారణమే. కానీ ఒక తల్లిని అవమానించడం అంటే దేశంలోని ప్రతి తల్లిని అవమానించడం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం మోదీ కుటుంబంపై దాడి కాదు. ఇది భారతీయ సంస్కృతి, సంప్రదాయం, విలువలపై దాడి అని అన్నారు. ఈరోజు రాహుల్ గాంధీ నోటి నుంచి వచ్చిన ఆ దుర్వాక్యం కేవలం మోదీగారిని బాధ





పెట్టలేదు. ఈ దేశంలోని ప్రతి ఒక్క తల్లి గుండెలను గాయపరిచిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంస్కారం లేదు, గౌరవం లేదు, భారతీయ విలువలు తెలియవు. వారికీ తెలిసింది కేవలం కుట్ర రాజకీయాలు, కుటుంబ పరంపరా రాజకీయాలు మాత్రమే. ఇదే కారణంగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా మట్టికరిపోతోంది. దేశ ప్రజలు వారిని ఒక్కొక్క రాష్ట్రం నుండి తిరస్కరిస్తున్నారనీ తెలియజేశారు. ఈ రోజు మనం ఖమ్మం వీధుల్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం వెనుక ఒకే సందేశం ఉంది – "భారతీయ సంస్కృతిని అవమానిస్తే మేము ఊరుకోము." బీజేపీ కార్యకర్తలు ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి నగరంలో అదే మాట చెబుతున్నారన్నారు. నిరసన ర్యాలీతో నగరంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జడ్పీ సెంటర్ వద్ద బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. బిజెపి నాయకులు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న సమయంలో పోలీసులు అప్రమత్తమై బీజేపీ నాయకులను బలవంతంగా అరెస్టు చేసి రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే అరెస్టుల అనంతరం కూడా కార్యకర్తలు పోలీస్ స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తూ నిరసన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సన్నే ఉదయ్ ప్రతాప్,గెంటెల విద్యాసాగర్, మందడపు సుబ్బారావు, అల్లిక అంజయ్య,గుత్తా వెంకటేశ్వర్లు, సుదర్శన్ మిశ్రా, దొడ్డ అరుణ,పమ్మి అనిత, అత్తి విజయ రెడ్డి,దార్ల మల్లీశ్వరి, గడీల నరేష్ ,గుత్తా వంశీ,మేకల నాగేందర్, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, రేఖా సత్యనారాయణ, వీరవెల్లి రాజేష్, మహేందర్ సింగ్, సుబ్బు భూక్యా వెంకటేష్, శ్రీరామనేని మనీ, తమ్మెర రజినీ రెడ్డి, కన్నెకంటి కృష్ణచారి, రీగన్ ప్రతాప్, రుద్ర గాని మాధవ్, జ్యోతుల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు అమెరికాలో ఆత్మీయ స్వాగతం



**హైదరాబాద్ బ్యూరో, 31 ఆగష్టు (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు అమెరికా రాజధాని వాషింగ్టన్ విమానాశ్రయంలో మున్నూరుకాపు ప్రముఖులు ఆత్మీయ స్వాగతం పలికారు. వాషింగ్టన్ సమీపాన లీస్ బర్గ్ లో గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన మహాసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు గాను రాజ్యసభ సభ్యులు,సంఘం గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర అమెరికా వెళ్లారు.ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి శనివారం రాత్రి పయనమైన ఎంపీ రవిచంద్ర దుబాయ్ మీదుగా కొద్దిసేపటి క్రితం (వాషింగ్టన్ కాలమానం ప్రకారం 31వతేదీ ఆదివారం ఉదయం 9గంటలు) వాషింగ్టన్ డల్లాస్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ చేరుకున్నారు. ఈ సందర్భంగా అమెరికాలో నివసిస్తున్న,మహాసభకు హాజరయ్యేందుకు ఇండియాతో పాటు పలు దేశాల నుంచి వెళ్లిన మున్నూరుకాపు ప్రముఖులు పలువురు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి,శాలువాలతో సత్కరించి "జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","జిందాబాద్ జిందాబాద్ రవిచంద్రన్న జిందాబాద్"అని పెద్ద పెట్టున నినాదాలిస్తూ హృదయపూర్వక స్వాగతం పలికారు.ముఖ్యఅతిథి ఎంపీ వద్దిరాజును విమానాశ్రయం నుంచి భారీ కాన్వాయ్ తో హోటల్ రూంకు తోడ్కొని వెళ్లారు.

## ఆసియా కప్ మ్యాచ్‌లు 30 నిమిషాలు ఆలస్యంగా.. కారణం ఏంటో తెలుసా?



స్పోర్ట్స్ న్యూస్, 31 ఆగష్టు (కెరటం న్యూస్): వచ్చే నెల 19 నుంచి యూఏఈ వేదికగా ఆసియా కప్ ప్రారంభంకానుంది. ఈ టోర్నీలో జరిగే మ్యాచ్ సమయాల్లో మార్పు చోటుచేసుకుంది. ముందుగా నిర్ణయించిన సమయానికి కంటే 30 నిమిషాలు ఆలస్యంగా మ్యాచ్‌లు ప్రారంభంకానున్నాయి. ఈ విషయాన్ని ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు(ఈసీబీ) ధ్రువీకరించింది. యూఏఈలో విపరీతమైన వేడి పరిస్థితుల కారణంగా మ్యాచ్ టైమింగ్స్‌ను రీషెడ్యూల్ చేసినట్టు వెల్లడించింది. ముందుగా ఏసియన్ క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌లను రాత్రి 7:30 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించింది. అయితే, తాజాగా సవరించిన టైమింగ్స్ ప్రకారం రాత్రి 8:00 గంటలకు మ్యాచ్‌లు ప్రారంభంకానున్నాయి. టోర్నీలో 19 మ్యాచ్‌లు జరగాల్సి ఉండగా అందులో 18 మ్యాచ్‌లకు ఇదే వర్తిస్తుంది. సెప్టెంబర్ 15న ఒమన్, యూఏఈ మధ్య జరగాల్సిన మ్యాచ్ సాయంత్రం 5:30 గంటలకు జరగనుంది. యూఏఈలో సెప్టెంబర్‌లో ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ నివేదికలు అంచనా వేశాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకుని సాయంత్రం వరకు అలాగే ఉంటాయని పేర్కొన్నాయి

## టీమిండియా స్టార్‌కు కానుకగా 'పోర్షే' కారు.. బిగ్ ప్రామిస్ నిలబెట్టుకున్నా..!



స్పోర్ట్స్ న్యూస్, 31 ఆగష్టు (కెరటం న్యూస్): ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ వరుసగా భారత క్రికెట్‌కు సంబంధించిన సంచలన విషయాలు పంచుకుంటున్నాడు. ఈమధ్యే హర్భజన్ సింగ్ – శ్రీశాంత్ చెంపదెబ్బ వీడియోతో వార్తల్లో నిలిచిన లలిత్.. ఈసారి టీమిండియా స్టార్‌కు ఖరీదైన కారు బహుమతిగా ఇచ్చానని వెల్లడించాడు. ఆస్ట్రేలియా మాజీ సారథి మైఖేల్ క్లార్క్ పాడ్‌కాస్ట్' బియాండ్23'లో మాట్లాడుతూ.. 2007 టీ20 వరల్డ్ కప్ అనంతరం యువరాజ్ సింగ్ కు 'పోర్షే' కారును ప్రదానం చేసిన విషయాన్ని బహిర్గతం చేశాడు లలిత్. అసలు తాను ఎందుకు అలా చేశాడో తెలుసా..?

'నేను భారత క్రికెటర్లకు భారీ ఆఫర్ ప్రకటించాను. బ్యాటర్లు ఎవరైనా ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లు కొట్టినా.. బౌలర్లు ఆరు బంతుల్లో ఆరు వికెట్లు తీసినా వాళ్లకు పోర్షే కారు గిఫ్ట్‌గా ఇస్తానని చెప్పాను. అయితే.. 2007 పొట్టి ప్రపంచ కప్ వరకూ ఎవరూ ఈ ఫీట్ సాధించలేదు. కానీ, యువరాజ్ సింగ్ అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఇంగ్లండ్‌పై ఒకే ఓవర్లో ఆరు సిక్సర్లతో చరిత్ర సృష్టించాడు. అంతే.. ఇచ్చిన మాటకు కట్టుబడి అతడికి పోర్షే బహూకరించాను' అని లలిత్ మోడీ అప్పటి సంఘటనను వివరించాడు. అంతేకాదు ఇంగ్లండ్ ప్రధాన పేసర్ స్టువార్ట్ బ్రాడ్ ఓవర్లో యూవీ ఆరు సిక్సర్లు బాదిన రోజు ఏం జరిగిందో గుర్తు చేసుకున్నాడీ ఐపీఎల్ మాజీ ఛైర్మన్.

'సూపర్ 8 స్టేజ్‌లో ఇంగ్లండ్, భారత్ తలపడ్డాయి. ఆ రోజు చరిత్రాత్మకమైన ఇన్నింగ్స్ ఆడిన యువరాజ్ బౌండరీ అవతల ఉన్న నా వైపు చూశాడు. ఆరు సిక్సర్లు కొట్టిన తర్వాత నేను సాధించాను అన్నట్టుగా నావైపు బ్యాట్ చూపించాడు. అంతేనా.. ఇన్నింగ్స్ పూర్తయ్యాక పరుగెత్తుతూ నా వద్దకు వచ్చి నాకు పోర్షే కావాలి. నా పోర్షే ఎక్కడ? అని నాతో అన్నాడు. అతడలా అంటుంటే నేను నవ్వుతూ ఒకే .. నీ బ్యాట్ నాకు ఇవ్వు అని అన్నాను' అని పద్దెనిమిదేళ్ల క్రితం నాటి సంఘటనను నెమరువేసుకున్నాడు మోడీ.

దక్షిణాఫ్రికా వేదికగా జరిగిన తొలి ఎడిషన్ పొట్టి వరల్డ్ కప్‌లో ఎంఎస్ ధోనీ సారథ్యంలోని భారత జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. బ్రాడ్ ఓవర్లో సిక్సర్లతో హోరెత్తించిన యూవీ.. ఈ ఫార్మాట్‌లో వేగవంతమైన అర్ధశతకం బాదడమే కాకుండా టీమిండియా ట్రోఫీ నెగ్గడంలో కీలక పాత్ర పోషించాడు. టోర్నీ ఆసాంతం ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఈ లెఫ్ట్ హ్యాండర్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డునూ ఎగరేసుకుపోయాడు.

## సూపర్ స్టార్ 'జైలర్-2' సినిమాలో బాలీవుడ్ స్టార్ బ్యూటీ




మూవీ న్యూస్, 31 ఆగష్టు (కెరటం న్యూస్): సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'జైలర్-2' ఈ సినిమా సూపర్ హిట్ అయిన 'జైలర్' కు సీక్వెల్‌గా తెరకెక్కబోతుంది. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్‌లతో పాటు నందమూరి బాలకృష్ణ, పూర్ణ కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. 'జైలర్-2'లో వచ్చే ట్విస్టులు, క్యామియే రోల్స్ గురించి నిత్యం ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ప్రేక్షకుల్లో అంచానలను రెట్టింపు చేస్తున్నాయి. ఈ క్రమంలో.. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'జైలర్-2'లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ విద్యాబాలన్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు టాక్. దీనిపై మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ లేకపోయినా న్యూస్ మాత్రం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె ఎలాంటి పాత్రలో నటించబోతుంది అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ న్యూస్ విన్న రజినీ ఫ్యాన్స్ నెల్సన్ దిలీప్‌కుమార్ ఏదో గట్టిగానే ప్లాన్ చేశాడని అంటున్నారు.

## అనుష్క స్వీటీ కానీ ఈ సినిమాలో మాత్రం చాలా ఘాటు!!



మూవీ న్యూస్, 31 ఆగష్టు (కెరటం న్యూస్): అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ క్రమంలో యాక్టర్ జగపతిబాబు మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. అనుష్క స్వీటీ అని మనందరికీ తెలుసు కానీ. ఈ సినిమాల్లో చాలా ఘాటుగా ఉండబోతుంది. అన్ని రియల్ లొకేషన్స్ లో చేసిన సినిమా ఇది. ఒకసారి ప్రయాణిస్తున్న కారు బురదలో ఇరుక్కుపోయింది. దాదాపు ఒక 40 నిమిషాలకు రోడ్డు మీదే నిలిచి ఉండిపోయాం. అలాంటి లోకేషన్స్ లో చేశాం. ఈ సినిమా జర్నీ అంత చాలా ఎంజాయ్ చేసాం. ఈ ప్రెస్ మీట్ కి రావడానికి ప్రధాన కారణం క్రిష్ గారు రాజీవ్. చాలా అద్భుతమైన సినిమా తీశారు. ఈ సినిమా గురించి చెప్పాలని వచ్చాను. ఈ సినిమాలో నేను పోలీస్ క్యారెక్టర్ చేస్తున్నాను. చాలా డిఫరెంట్ క్యారెక్టర్. మంచి చేస్తానా చెడు చేస్తానా ఏం చేస్తానో నాకే తెలియని క్యారెక్టర్. డైరెక్టర్ క్రిష్ గారు చాలా అద్భుతంగా రాశారు. నేను క్రిష్ ఎప్పటినుంచో మంచి ఫ్రెండ్స్. ఫైనల్ గా ఈ సినిమాతో కలిసి వర్క్ చేసాం. చాలా ఎంజాయ్ చేస్తూ చేసిన సినిమా ఇది. రాజీవ్ నిజాయితీ ఉన్న ప్రొడ్యూసర్. తన మాటంటే మాటే. ఈ సినిమా రిలీజ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్.